
# భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

**- 8వ వార్డు కౌన్సిలర్ శాంతమ్మ**

**షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 18, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో మిషన్ భగీరథ మెయింటనెన్స్ పనులు జరుగుతన్నందున నేడు, రేపు రెండు రోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వార్డు కౌన్సిలర్ శాంతమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంతరాయాన్ని దృష్టిలో ఉంచు కొని నీటిన పొదుపుగా వాడుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరమ్మతుల అనంతరం నీటి సరఫరా యధావిధిగా కొనసాగుతాయని, వార్డులోని ఆయా కాలనీల్లోని ప్రజలందరు సహకరించాలని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కడ్తాల్,ఆగస్టు 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్థులతో పాటు, కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో గ్రామ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన విప్లవకారుడు సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణను, గౌడ సంఘం, కల్లుగీత సంఘం నాయకులతో కలలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి జాతీయ బిసి కమిషన్ మాజీసభ్యుడు ఆచారి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీత అని కొనియాడారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్నగౌడ్ వీరగాథను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని సూచించారు. పాపన్నగౌడ్ స్ఫూర్తితో బడులు బలహీన వర్గాల అభివృద్ధికి, నాయకత్వానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం సముచితంగా గౌరవిస్తోందని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తుందని తెలిపారు. కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. జాతీయ బిసి కమిషన్ సభ్యుడు ఆచారి మాట్లాడుతూ అణిచివేతకు, వివక్షతకు వ్యతిరేకంగా పాపన్నగౌడ్ ప్రదర్శించిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని కొనియాడారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిసిబి బోర్డు సభ్యుడు బాలాజీసింగ్, పిసిసి సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసిలు దశరథ్‌నాయక్, వెంకటేష్, మాజీ ఎంపిటిసి రాములుగౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్, యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, వేణుగోపాల్‌గౌడ్, సత్యనారాయణ, బాలకృష్ణ, నరేష్, మహెందర్‌గౌడ్, రాఘవేందర్, రాజీవ్,కిరణ్, గణేశ్ పాల్గొన్నారు.

## కనుల పండుగగా గడిమైసమ్మ తల్లి బోనాలు

**మేడ్చల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
మేడ్చల్ పట్టణంలో గడిమైసమ్మ తల్లి భోనాల ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భోనాల పండుగ సందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులు ఉదయం అమ్మవారికి అభిషేకం, సహస్రనమాలతో కుంకుమార్చన, అమ్మవారి తొట్టెల ఊరేగింపు, మైల భోనాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం మహిళలు భోనాల ఊరేగింపు నిర్వహించి నైవేద్యం సమర్పిం చారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి అమ్మవారికి భక్తు లు, నాయకులు, యువజన సంఘం సభ్యులు అమ్మవారికి ఫలహార బండ్లు, తొట్టెల ఊరేగింపును కనుల పండుగగా జరిపి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యుడు నవీన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న ఎంపి ఈటల రాజేందర్

# నిబంధనలకు పాతర

**☛రూ.20 కోట్ల భూదందా ☛లేఅవుట్ లేకుండానే ప్లాట్ల రిజిస్ట్రేషన్ ☛ప్రభుత్వ భూమికీ ఎసరు!**

**☛లక్షల రూపాయల ముడుపులు ☛తాండూరు నడిబొడ్డున రియల్ మాయ**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రభుత్వం మారినా, పాలకులు మారినా అక్కడ మాత్రం నిబంధనలకు పాతర వేయడం సర్వసాధారణంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా రియల్ దందా చేపట్టడం కొంతమందికి పరిపాటిగా మారుతోంది. రాజకీయాలను అడ్డం పెట్టుకొని దర్జాగా కోట్లకు పడగలెత్తుతున్నారు. బడా నేతలు కూడా వారికే వత్తాసు పలుకడంతో నిబంధనలు అమలు చేసేవారే కరువైనారు. ముక్కుసూటిగా వ్యవహరించే అధికారులు ఈ జిల్లాకు వస్తున్నారు. అక్కడ మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. ఈ తతంగం వారికి దృష్టికి రావడం లేదా, లేక వచ్చినా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అటువైపు కన్నెత్తి చూడటం లేదా అనే సందేహాలు వస్తున్నాయి. కర్నాటక సరిహద్దున గల తాండూరులో నిబంధనలు ఎగవేసేవారికి దండిగా కాసులు రాలుతున్నాయి. అమలవుతున్నా తాండూరులో మాత్రం అవేమీ వర్తించవు. అవినీతి అధికారులు వారికి కొమ్ము కాస్తూ కోట్ల రూపాయల భూముల వ్యాపారానికి ప్రోత్సాహం అందజేస్తున్నారు. పట్టణంలోని లారీ పార్కింగ్ ఎదురుగా విలువైన భూములకు ఎలాంటి అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. సర్వేనెంబరు 129లో ఎకరా 26 గుంటలతో పాటు సర్వేనెంబరు 130లో గల 36 గుంటల ప్రభుత్వ భూములలో రియల్ దందా సాగిస్తున్నట్లు పట్టణానికి చెందిన సూరజ్‌సింగ్ ఠాకూర్ అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం ఈ సర్వేనెంబర్లలో ఇల్లీగల్ లే అవుట్‌కు తెరతీశారు. నిబంధనల ప్రకారం లేవుట్‌కు అనుమతులు పొందకుండా ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు చేపట్టారని ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జూలై 24నాడు అధికారులు లోపాయికారిగా వ్యవహరించి 10 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినట్లు డ్యాక్యుమెంట్ల నెంబర్లతో కూడిన ఫిర్యాదులను అధికారులకు అందజేశారు. రోడ్లను, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరా, పార్కు స్థలం తదితర నిబంధనలను పాటించకుండా తూతూమంత్రంగా లేఅవుట్ నిర్వహించారు. దానికి తోడు 36 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆక్రమించారని ఆయన ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 130లో ప్రభుత్వ భూమిపై కొందరు లోపాయికారిగా వ్యవహరిస్తూ పంచుకున్నారని పేర్కొనారు. ముందుగా ఇద్దరు వ్యక్తులు ఒకరిపై ఒకరు సివిల్ దావా వేసుకొని చివరకు ఒప్పందానికి వచ్చారని తెలిపారు. ఈ వ్యవహారంపై సూరజ్‌సింగ్ ఠాకూర్ 2021 డిసెంబరు 17న తాండూరు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకు స్పందించిన ఆర్డీవో ఈ భూములలో కబ్జాలను తొలగించాలని తాండూరు తహాశీల్దార్‌కు (ఎల్ ఆర్ నెంబర్ సీ/1180/2021)కు 2022 ఏప్రిల్‌లో లేఖ రాశారు. ఎలాంటి లావాదేవీలు జరుపరాదని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్లు నిర్వహించరాదని సబ్ రిజిస్ట్రార్‌కు తహాశీల్దార్ లేఖ రాశారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా పోయిన నెల తాండూరు సబ్ రిజిస్ట్రార్ దర్జాగా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం గమనార్హం. ఈ వ్యవహారం వెనక పెద్ద ఎత్తున చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు కూడా ఈ ప్లాట్ల వ్యవహారంలో భారీగా ముడుపులు స్వీకరించినట్లు సూరజ్‌సింగ్ ఆరోపిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ భూముల విలువ రూ.20 కోట్ల పైమాటే ఉంటుందని అంచనా. సామాన్య ప్రజలు చిన్న ఇల్లు కట్టుకుంటే నిబంధనలపై ఉక్కుపాదం మోపే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఈ బడా రియల్ వ్యాపారుల జోలికి వెళ్లకపోవడం విమర్శలకు దారితీస్తోంది. 100 గజాల ప్లాటు రిజిస్ట్రేషన్‌కు నానా అడ్డంకులు సృష్టించే రిజిస్ట్రార్లు ఏకంగా ఇల్లీగల్ లేఅవుట్‌లో భారీగా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం విశేషం. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టిన రియల్ వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సూరజ్‌సింగ్ ఠాకూర్ ఆదివారం మీడియా ముందు డిమాండ్ చేశారు. ఫిర్యాదు ప్రతులను ఆధారాలను ఉన్నతాధికారులు సహా న్యాయస్థానం ముందుకు తీసుకువెళుతున్నట్లు ఆయన ప్రకటించారు.

### ఫిర్యాదు వచ్చింది

**: తహాశీల్దార్ తారాసింగ్**

సర్వేనెంబరు 129, 130లపై సూరజ్‌సింగ్ ఠాకూర్ ఫిర్యాదు చేశారని తాండూరు తహాశీల్దార్ తారాసింగ్ తెలిపారు. దీనిపై విచారణ జరపుతున్నామని చెప్పారు. రికార్డులు పరిశీలించి సర్వే నిర్వహించిన తర్వాత వాస్తవాలు తేలితే 130లోగల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదును ముందుగా మున్సిపల్ కమిషనర్‌కు ఇచ్చినట్లు తెలిపారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని స్పష్టం చేశారు.

# ఘట్‌కేసర్ మండలంలో రైతులకు రుణమాఫీ కాలే

**-1330 రైతులకు గాను కేవలం 50 మందికే రుణమాఫీ**
**-రుణమాఫీ కాలేదని అధికారుల వెల్లడి,**
**-9 కోట్ల రూపాయల బకాయిలు**
**- రైతుల్లో ప్రభుత్వం పట్ల పెల్లుబికుతున్న ఆగ్రహ జ్వాలలు**

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
రైతులకు రుణమాఫీ చేశామని ఢంకాబజాయించి చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఘట్‌కేసర్ మండలంలో మాత్రం రైతులకు రుణమాఫీ కాలేదు దీంతో రైతుల వ్యధ తీరలేదు. ఘట్‌కేసర్ మండలంలో పంటరుణాలు పొంది రుణమాఫీకి అర్హులైన వారు 1330కి పైగా రైతులుండగా అందులో శనివారం నాటి వరకు కేవలం 50 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యినట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా 1330 మంది రైతులకు దాదాపు 9 కోట్లకు పైగా రుణమాఫీ కావాల్సి ఉండగా ప్రభుత్వం పథకం ప్రారంభించి నెలరోజులు అవుతున్నా రుణమాఫీ కాకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఘట్‌కేసర్ మండలంలో రైతులు ఘట్‌కేసర్ రైతు సేవాసహకార సంఘం ద్వారానే అత్యధిక శాతం పంటరుణాలు పొందినారు. రైతు సొసైటీ ద్వారా 1230 మందికి పైగా రైతులు లక్షా, లక్షాన్నర, రెండు లక్షల వరకు రుణం వరకు దాదాపు 9 కోట్ల రూపాయలు రుణం తీసుకోగా ఇందులో ఒక్కరికి కంటే ఒక్కరికి కుడా రుణమాఫీ కాలేదు. రైతులు నేరుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి జాతీయ బ్యాంకుల ద్వారా 100 మందికి పైగా రైతులు పంట రుణాలు తీసుకోగా వీరిలో 50 మందికి మాత్రమే రుణం మాఫీ అయ్యినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. మిగతా వారికి ఇంకా రుణం మాఫీ కాలేదని రైతులు, అధికారులు చెబుతున్నారు. ఘట్‌కేసర్ రైతు సేవాసహకార సంఘం ద్వారా రుణం పొందిన 1230 మంది రైతుల్లో ఒక్కరికి కుడా రుణమాఫీ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం ప్రారంభించి నేటీతో నెలరోజులు అయినా ఇంకా రైతులకు రుణమాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరోవైపు సీఎం నుండి మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇక్కడి రైతులకు రుణమాఫీ మాత్రం కాలేదు. రుణమాఫీపై రైతులు బ్యాంకు అధికారులతో పాటు వ్యవసాయ అధికారులను అడిగిన సరియైన సమాధానం లేదు. కనీసం మండల వ్యాప్తంగా రైతులు ఏయే బ్యాంకుల్లో ఎంత మంది, ఎంత మొత్తంలో పంటరుణాలు పొందినారో వ్యవసాయ అధికారులు స్పష్టంగా లెక్కలు చెప్పడం లేదు. సొసైటీ ద్వారా పంట రుణాలు పొందిన రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొని ఉంది. వీరిలో అర్హులైన అనేకం ఉన్నా రుణమాఫీ కాకపోవడంతో ప్రభుత్వ తీరుపట్ల రైతుల్లో తీవ్ర అసహనం నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఇక్కడి పార్లమెంటు నియోజకవర్గం నుండి ప్రాతినిథ్యం వహించినప్పటికిని రైతులకు రుణమాఫీ పథకం అమలుకు నోచుకోలేదు. ఘట్‌కేసర్ మండలంతో పాటు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోనే రైతులకు రుణమాఫీ జరుగలేదు. అర్హులైన రైతులు ఎందరో ఉన్నప్పటికిని ప్రభుత్వం చేపట్టిన పథకం అమలు కాకపోవడం పట్ల రైతుల్లో ప్రభుత్వం పట్ల అసహనం నెలకొంది. ఇక్కడి రైతులు లక్షాలోపు రుణమాఫీ ప్రకటించగానే తమకు రుణమాఫీ అయ్యిందోమోనని బ్యాంకులను సంప్రదించారు. లక్షాన్నర రుణమాఫీ ప్రకటించగానే బ్యాంకు అధికారులను సంప్రదించారు. రెండు లక్షాల రుణమాఫీ స్వాంతంత్ర్య దినోత్సవం నాడు ప్రకటించగానే బ్యాంకుల చుట్టూ రుణమాఫీ కొరకు వాకబు చేస్తే రుణమాఫీ కాలేదని అధికారులు తెలుపగా రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. రుణమాఫీ విషయమై ఘట్‌కేసర్ రైతు సొసైటీ అధికారులను సంప్రదించగా మొదట్లో ఆడిట్ రికార్డుల పరిశీలన ఉందని తెలిపారు. ఆడిట్ రికార్డుల పరిశీలన అయి చాల రోజులు అయినా సొసైటీలో రుణాలు పొందిన రైతులకు ఏ ఒక్కరికి రుణమాఫీ కాలేదని అధికారులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైతులకు త్వరితగతిన రుణమాఫీ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు.



ఘట్‌కేసర్ రైతు సేవాసహకార సంఘం కార్యాలయ దృశ్యం.

# సర్దార్ సర్వాయి పాపన్న పోరాట ఆదర్శంగా తీసుకోవాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**
బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు.సర్వాయి పాపన్న సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా,గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత,వివక్షకు వ్యతిరేకంగా పోరాటం నడిపిన మహా యోధుడని అన్నారు.ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు,మొగల్‌లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా వసతి గృహాల విద్యార్థులు దేశభక్తి పాటలను ఆలపించారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ వసతి గృహాల బాలబాలికలకు నోటు పుస్తకాలు ,పెన్నులను బహుకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్,సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భీమరాజు,వసతి గృహ సంక్షేమ అధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, వసతి గృహ సిబ్బంది, పాల్గొన్నారు.



# కారుకూతలు కూస్తే ఖబడ్దార్..!

**-పూర్తి స్థాయిలో రైతు ఋణమాఫీ**
**-బిల్లా రంగాలుగా కెటిఆర్, హరీష్**
**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, అగస్టు 18, ప్రభాతవార్త :**
రైతు రుణమాఫీ, ప్రభుత్వ పథకాల విషయంలో అనవసరంగా ప్రతిపక్షపార్టీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, హరీష్‌రావ్, కేటిఆర్‌లు కారుకూతలు కూస్తే ఖబర్దార్ అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు. ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ఋణమాఫీ విషయంలో రైతులకు ఎలాంటి సమస్య లేదని ఎమ్మెల్యేకు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు ఒకవైపు ఆరు గ్యారంటీలను మరోవైపు ఋణమాఫీని సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో పూర్తి చేశారని గుర్తు చేశారు. సాంకేతిక లోపాల మూలంగా కొన్నిచోట్ల సమస్యలు వచ్చాయని, షాద్‌నగర్ పరిధిలో సైతం 576 మంది రైతులకు ఋణమాఫీ విషయంలో సమస్యలు వస్తే ముఖ్యమంత్రితో మాట్లాడటంతో పాటు అసెంబ్లీలో కూడా సమస్యను ప్రస్తావించి సమస్యను పరిష్కరించి ఆరు కోట్ల రూపాయలను మంజూరు చేయించినట్లు గుర్తుచేశారు. ఋణమాఫీకి సంబంధించి ప్రభుత్వం మరో నెల రోజులు గడువు ఇచ్చిందని స్పష్టం చేశారు. కొన్ని చోట్లలో సాంకేతిక లోపాలు ఏర్పడి చిన్న, చిన్న తప్పిదాలతో వారి ఖాతాల్లో డబ్బులు పడలేదన్నారు. ప్రస్తుతం వాటిని సవరించి త్వరలోనే రైతుల ఖాతాకు డబ్బులు అందేవిదంగా కృషిచేస్తామన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు బిల్లా రంగాలుగా మారి ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత పదేళ్ళు రైతులకు ఋణమాఫీ చేస్తామని రైతుల సెల్‌ఫోన్‌లకు మెస్సేజ్‌లు కూడా పంపి చివరకు నయాపైసా కూడా వేయలేదన్నారు. రాష్ట్రం మెత్తం మీద ఆరు లక్షల కోట్ల అప్పులను రుద్దిన బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడే అర్హత కోల్పోయారని అన్నారు. ప్రస్తుత బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు సైతం ఋణమాఫీ చేసిందని వీలైతే తెలుసుకోవాలని మాజీ మంత్రులకు హితవు పలికారు. మరోసారి కారుకూతలు కూస్తే రైతులే మిమ్మల్ని చెప్పులతో కొడతారని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు పురుషోత్తం రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెదటి నుండి రైతుల పక్షమని వెల్లడించారు. రాష్ట్రాన్ని నేడు అడ్డంగా దోచుకుని తీహార్ జైలులో ఊచలు లెక్కపెడుతున్న కవిత గురించి ముందు మాట్లాడాలని వారు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీని మరోసారి విమర్శిస్తే తగిన గుణపాఠం నేర్పిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, సీనియర్ నేత కృష్ణారెడ్డి, సింగారం సుదర్శన్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

## కొత్తూర్ పురపాలికలో మైసమ్మ, పోచమ్మ విగ్రహాల ప్రతిష్టాపన



గ్రామదేవతల విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

**కొత్తూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు వేదపండితుల సమక్షంలో మహా అద్భుతంగా జరిగా యి. కొత్తూర్ పురపాలికలో ఆదివారం గ్రామ దేవతల విగ్రహా ప్రతిష్ట పూజ కార్యక్రమాలు మూడు రోజులు పాటు యజ్ఞ హోమాలతో అత్యంత వైభవం గా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు మహబూ బ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ....గ్రామం ప్రశాంతంగా ఉండాలంటే గ్రామదేవతల ఆశీర్వాదం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. భక్తి భవన తద్వారా చెడు వ్యాసనాలకు దూరంగా, ఆధ్యాత్మిక ప్రపంచంలో జీవించే వారికి శాంతి, సౌఖ్యంతో కూడిన జీవితం లభిస్తుందన్నారు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ నిరుపేద వర్గాల దైవాలని, నిరంతరం ఆ తల్లులు తమను కాపాడుతారనే దైర్యంతో నిరుపేదలు తమ జీవన ప్రస్థా నంలో ముందుకు సాగుతారన్నారు. ఆధ్యాత్మిక భావనలు, చింతన, భక్తి, సేవా కార్యక్రమాలు సమాజానికి మేలు చేస్తాయని, మనుషులను సక్రమైన మార్గంలో ముందుకు నడిపిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు వీరమోని హేమ దేవేం దర్‌ముదిరాజ్, కరుణశ్రీసుందర్శన్‌గౌడ్, ప్రసన్నయాదయ్య, మాదారం నర సింహగౌడ్, సోమ్లానాయక్, మాజీ ఎంపీపీ జే.వేణుగోపాల్‌గౌడ్, సదా నందంగౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, మండల పార్టీ హరినాథ్‌రెడ్డి, నాగరాజుచారి, యువనేత అందె మోహన్, మాజీ ఎంపీపీ కృష్ణ, కర్రోళ్ల సురేందర్, లింగారెడ్డిగూడ ఆశోక్, శ్రీనివాస్‌చారి, ఆంజనేయులుగౌడ్ తదితరులు ఉన్నారు.

# తాగునీటికి తప్పని తిప్పలు

**-చేతులెత్తేసిన సంబంధిత అధికారులు**

**-ఇబ్బందులు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు**

**పెద్దేముల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
వర్షాకాలంలోను తాగునీటికి తిప్పలు తప్పడంలేదు. పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో గత మూడు రోజులుగా మిషన్ భగిరథ నీరు సరఫరా కావడం లేదు. గ్రామాలలో ఉన్న బోరు మోటార్లు కాలిపోయిన పంచాయతీ కార్యదర్శులు వాటిని రిపేరిచేయిం చడంలేదని ఆరోపణలు ఉన్నాయి.ఒక వైపు మిషన్ భగిరథ నీరు రాక, మరో వైపు మోటార్లు కాలిపోయిన పట్టించుకోకపోవడంతో ఆందోళనచెందుతున్నారు. ఫలితంగా తాగునీటి కోసం అరిగోస పడుతున్న పట్టించుకునేనాథుడేలేరని ఏక రువు పెడుతున్నారు. ప్రత్యామ్నాయంచేపట్టవలసిన సంబందిత అధికారులు చెతులెత్తేయడంతో సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. దీంతో తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాకఆయా గ్రామాల ప్రజలు వ్యవసాయ బోరు బావుల వద్ద నుంచి ట్రాక్టర్ల, ఎడ్లబండ్ల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు లేని వారిపరిస్థితి మరి అగమ్యగోచరంగా మారింది. గ్రా మాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారులను నియమించిన వారు గ్రామాలనుసందర్శించిన దాఖలాలు లేవని పలువురు విమర్శిస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రత్యేక అధికారులనునామ్‌కే వాస్తేనే నియమించారని, వారి నుంచి ఎటువంటి ప్రయోజనంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలోనే తాగునీటి కోసం ఇబ్బందులుపడుతున్న తమకు మును ముందు ఎన్ని కష్టాలు తలెత్తుతాయోనని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఆయా గ్రామాలలో తలెత్తిన తాగునీటి సమస్యలను పరిష్కా రించాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మల్లన్న, మల్లికార్జున స్వామి బోనాలు

**షాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
షాబాద్ మండల పరిధిలోని సంకేపల్లిగూడలో మల్లన్న కళ్యాణం, మల్లారెడ్డి గూడ, గోపిగడ్డ గ్రామాల్లో మల్లికార్జున స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మల్లన్న దేవాలయం వద్ద స్వామివారి కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం బోనాల ఊరేగింపు ప్రారంభమైంది. శివసత్తుల పునాకాలతో, పోతురాజుల విన్యాసాలతో, యువకులు కేరింతలతో ఘనంగా బోనాలు ఊరేగింపు జరిగింది. గ్రామస్థులంతా మల్లన్నస్వామిని ఊరువాడ చల్లగా చూడు స్వామి, వర్షాలు కురిపించి ప్రజలను సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడు స్వామి అంటూ కోరుతు తమ బోనాల నైవేద్యన్ని స్వామికి సమర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచ్ కుమ్మరి దర్శన్, నాయకులు కుమ్మరి రాజేందర్, రాజేందర్‌రెడ్డి, సాయికృష్ణారెడ్డి, అంజిరెడ్డి, నవీన్‌కుమార్, గ్రామస్థులు ఉన్నారు.



మల్లన్న కళ్యాణంలో పాల్గొన్న గ్రామస్థులు

# సామాజిక విప్లవకారుడు సర్వాయి పాపన్నగౌడ్



హుస్నాబాద్‌లో సర్వాయి పాపన్న జయంతి వేడుకల దృశ్యం



వెలకట్ట క్రాస్ రోడ్డులో పాపన్న గౌడ్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం



వెల్దుర్తిలో...



శివ్వంపేటలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు



రామాయంపేటలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు



గజ్వేల్‌లో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్‌చేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త**

బహుజన సామాజిక విప్లవకారుడు, ఛత్రపతి శివాజీ సమకాలీకుడు సర్వాయి పాపన్న గౌడ్ అని హుస్నాబాద్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వినర్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న 374వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పాపన్నగౌడ్ పేద కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి గోల్కొండ సంస్థానాన్ని పాలించి, 17వ శతాబ్ధంలోనే బహుజన రాజ్యాన్ని స్థాపించాడని గుర్తు చేశారు. నేటి యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెఏసి కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, సారయ్య, కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, సిపిఐ నాయకులు గడిపె మల్లేష్, బొమ్మగాని సతీష్, మార్క అనిల్‌గౌడ్, పాల్గొన్నారు.

**కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో...**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిప్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొమురయ్య, మండల అధ్యక్షులు పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు పూదరి రవిందర్, నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**పొట్లపల్లిలో...**

మండలంలోని పొట్లపల్లి గ్రామంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను బురుజు వద్ద నియోజకవర్గ గౌడ సంఘం చైర్మెన్ మార్క అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈసారి సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా బిసి సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గడ్డం మల్లయ్య, మార్క చంద్రయ్య, తిరుపతిగౌడ్, రాజమౌళి, వెంకటరాజ్యం, ఎల్లయ్య, గౌడ సంఘం డైరెక్టర్లు చెప్యాలగౌడ్, రంగు తిరుపతిగౌడ్, బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి పాకాల శ్యాంసుందర్‌గౌడ్, బత్తిని మల్లేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకలో...**

**కొండపాక, అగస్టు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో తొలి రాజ్య స్థాపకుడు శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను అదివారం దుద్దెడ ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ సంఘాల అధ్వర్యంలో అయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షడు పెద్దంకుట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల తొలి విప్లవ వీరుడు పాపన్నగౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ విగ్రహన్ని వెలికట్ట క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు అయన తెలిపారు. అదేవిధంగా వెలికట్ట క్రాస్ రోడ్డులో, జప్తినాచారంలో, కొండపాకలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జప్తినాచారంలో వడ్డకొండ రవీందర్, కొండపాకలో బాలచందర్ గౌడ్, కుకునూరుపల్లి మండల కేంద్రంలో సైతం పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహనికి పూలమాలలువేసి నివాలులర్పించారు. నాయకులు, శ్రీకాంత్, మాజీ ఎంపిపి బొద్దుల కనకయ్య, బుద్ధి రాములు, అన్ని గ్రామాల గౌడ సంఘాల నాయకులు పాల్గొనా న్నరు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద స్థానిక గౌడ కులస్తులు ఆదివారం సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం మొఘలు సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ గౌడ్ అన్నారు. దొరల పాలనకు చరమగీతం పాడిన మహాత్ముడని, ఏ ఒక్క కులానికో, వర్గానికో కాకుండా అన్ని కులాలను కలుపుకొని పోయి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన అధినేత సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వారు పేర్కొన్నారు. ఈ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లో మాజీ వైస్ ఎంపిపీ సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపిటీసీ అశోక్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, నాయకులు శివ్వాగౌడ్, వెంకటయ్యగౌడ్, శేఖాగౌడ్, అంజాగౌడ్, శంకరయ్యగౌడ్, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, రమేష్‌గౌడ్, దుర్గాగౌడ్ పాల్గొన్నారు.

**శివ్వంపేటలో...**

**శివ్వంపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల సందర్భంగా సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం అహర్నిషలు కృషి చేసిన సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజా రమణాగౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు కొడకంచి రవీందర్‌గౌడ్, మాజీ సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు బాసంపల్లి రామాగౌడ్, పోచాగౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి శ్రీనివాస్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 18, ప్రభాతవార్త:** బహుజన యుద్ధ నౌక సర్ధార్ సర్వాయి పాపన్న అని బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం అన్నారు. ఆదివారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని రామాయంపేట మున్సిపాలిటీలోని ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ఉన్నటువంటి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించారు. సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల ఏళ్ల క్రితం బహుజన చక్రవర్తి అయినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న మొగులుల రాజాన్ని అంతమొందించి, పరిపాలించిన బహుజన వీరుడని ఆయన కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపనన్న పోరాట ఫలితాన్ని బహుజన వాదులందరూ అందిపుచ్చుకొని, ముందుకెళ్లి బీసీల రాజ్యం స్థాపించిచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోనాపూరం వెంకటి (వైఎస్), పట్టణ అధ్యక్షుడు రెడ్డమైన నరేష్, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, బీసీ నాయకులు చిలుక వెంకటేశం, అల్లాడి వెంకటేష్, రేవెల్లి వినయ్ సగర, శంకర్‌గౌడ్, మధునాల స్వామి గౌడ్, కన్నాపురం కృష్ణాగౌడ్, ఎల్లాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వికలాంగుల సంఘం నాయకులు కుమ్మరి కుమార్, ధర్మారం శ్రీశైలంతో పాటు తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గజ్వేల్ పట్టణంలో...**

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్‌లు హాజరై పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగల్ చక్రవర్తితో పాటు బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కూడా ఎదిరించి పోరాడిన వ్యక్తి సర్ధార్ సర్దాయిపాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంగారి రాజాగౌడ్, పంజాల గణేష్‌గౌడ్, జంగం వెంకటేష్‌గౌడ్, ఎస్.అశోక్‌గౌడ్, బల రాంగౌడ్, రాజమయ్యగౌడ్, రమేష్‌గౌడ్, బబ్బూరి స్వామి గౌడ్, సత్యనారాయణ, నక్క రేగొండగౌడ్, నక్క రాములు గౌడ్, నర్సింలుగౌడ్, అర్జున్‌గౌడ్, జంగం శ్రీనివాస్‌గౌడ్, పి.నగేష్‌గౌడ్, రాజుగౌడ్, దేవేందర్‌గౌడ్, రవిగౌడ్, రమేష్‌గౌడ్, చంద్రంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెప్పోత్సవ వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

## ఘనంగా గంగ తెప్పోత్సవ వేడుకలు

**చిన్నకోడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో తెలంగాణ గంగ తెప్పోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫిషర్‌మెన్ కార్పొరేషన్ ప్రధానకార్యదర్శి గుండు వెంకటేష్ తెలిపారు. హైదారాబాద్‌లో నిర్వహించిన తెప్పోత్సవ వేడుకల్లో సిద్దిపేట నుంచి భారీగా తరలివెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాలపందరి, ఆట, పాటలతో ఉత్సహంగా పాల్గొన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది గంగపుత్రులు తరలివచ్చినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ (గంగపుత్ర) ముందుండి నడిపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్, తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నట్లు వివరించారు. ఈసందర్భంగా గుండు వెంకటేష్ మాట్లాడుతూ గంగపుత్రులు ఐక్యంగా హక్కుల సాధన కోసం ముందుకు సాగాలన్నారు.

## ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



హరీష్‌రావుకు రాఖీ కడుతున్న బిఆర్ఎస్ మహిళ నాయకులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్లాస్టిక్‌తో తయారు చేసిన రాఖీలు కాకుండా సహజ సిద్దంగా ఉండే ఆకులు, పువ్వులతో ఏటా నుండే తమ్ముళ్లకు అన్నయ్యలకు ఏకో ఫ్రెండ్లీ రాఖీ కట్టాలనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సిద్దిపేటలో హరీష్‌రావుకు బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు రాఖీ కట్టారు. ఈసందర్భంగా వారికి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## సర్వాయిపేట కోట అభివృద్ధికి రూ 4.70కోట్లు

**హుస్నాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** సర్వాయిపాపన్న గౌడ్ సొంత గ్రామమైన హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ది చేసేందుకు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల దృష్టికి తీసుకెల్లగా ఆదివార ం రోజున గ్రామ అభివృద్దితో పాటు కిలాస్‌పూర్ కోటల అభివృద్దికి రూ 4.70కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిల, టూరిజంశాక మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ నడియాడిన ప్రాంతాలను టూరిజంగా అభివృద్ది చేసుకుంటే దేశ విదేశాలకు సైతం ఆయన చరిత్ర తెలుస్తోందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## అక్కన్నపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనం దృశ్యం

**అక్కన్నపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్బంగా వారికి విద్యా, బుద్దులు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు అంతా ఒక్క దగ్గర కలుసుకుని వారి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. ఒకరికొకరు వారి బాగోగులు తెలుసుకున్నారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆ పూర్వ విద్యార్థుల ఆనందాలకు హద్దులు లేకుండా పోయింది.

## కవితారెడ్డికి తెలంగాణ ఐకాన్ అవార్డు



ఐకాన్ అవార్డును అందుకుంటున్న కవితారెడ్డి

**నర్సాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకురాలు కవితారెడ్డికి తెలంగాణ ఐకాన్ అవార్డు 2024 అందుకున్నారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతీ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా కవితారెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్బంగా ఐకాన్ అవార్డు గ్రహీత కవితారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తాను సామాజిక సేవలో బాగంగా పేదింటి ఆడ పిల్లల వివాహాలకు పట్టు చీరెలు, పుస్తె మెట్టెలు, ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాక ఆనాథ ఆశ్రమాలలోని పిల్లలకు వృధ్ధులకు, దివ్యాంగులకు తన వంతు సహాయం చేస్తునన్నట్లు తెలిపారు. ఈమేరకు తాను చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం తనకెంతో ఆనందంగా ఉందని కవితారెడ్డి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.




రాజ్‌భవన్‌లో డాక్టర్ ఎం.ఎస్.గౌడ్ రచించిన మైల్ ఆఫ్ స్మైల్స్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ తదితరులు



ఛలో ఇందిరాపార్కు ఆందోళన పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

## 21న ఛలో ఇందిరాపార్కు

**చిక్కడపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల పరిరక్షణకు పొందుపర్చిన వివిధ అంశాలను తీర్చాలని డిమాండ్ చేస్తూ 21న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఛలో ఇందిరాపార్కు కార్యక్రమంలో భాగంగా ధర్నా నిర్వహించబోతున్నట్లు జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి డిఎస్‌డి ప్రధాన కార్యాలయంలో ఆందోళనకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. చేయూత పథకం దివ్యాంగు లకు ఫించన్‌లు రూ.4016 నుంచి రూ.6వేల వరకు పెంచి వెంటనే పంపిణీ చేయాలని, దివ్యాంగులందరికి రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణంకు వసతి కల్పించాలని, దివ్యాంగులకు కేటాయించిన ఉద్యోగాలు క్యాలెండర్ పద్ధతిలో భర్తీ చేయడానికి వెంటనే ఆదేశాలివ్వాలని, దివ్యాంగుల హక్కుల చట్టం-2016ను పటిష్టంగా అమలు చేయాలని, ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద 5శాతం కేటాయించాలని, ప్రతి శాఖలో 5శాతం లేదా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్, ఎస్ఎ.ఉద్దీన్, వాసుదేవరావు, ప్రేమ్‌కుమార్, సైఫుద్దీన్, గౌస్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే పాపన్నగౌడ్ అంతిమ లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి కార్యక్రమం ఆదివారం అంబర్‌పేటలోని ఆలీకేఫ్ ఛౌరస్తాలో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కెపి మురళీకృష్ణ, గౌడ సంఘం ప్రతినిధులు లింగంగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, మేదర సంఘం నాయకులు పల్లి బాలరాజ్ తదితరులు పాపన్నగౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని బిసిల్లో ఉండే అట్టడుగు కులాలను సమీకరించి మొగల్ చక్రవర్తిపై దండయాత్ర చేసి గోల్కొండ కోటను స్వాదీనం చేసుకుని బహుజనులు కూడా రాజ్యాధికారం చేస్తారని నిరూపించిన వ్యక్తి పాపన్నగౌడ్ అని చెప్పారు. పాపన్నగౌడ్ స్ఫూర్తితో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని మురళికృష్ణ స్పష్టం చేశారు.



పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మురళీకృష్ణ, తదితరులు



అభివాదం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, గణేషాచారి, వెంకటేష్

## 26న కలెక్టరేట్‌ల ముట్టడి:జాజుల శ్రీనివాస్‌గౌడ్

**సైఫాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. ఈ నెల 22న హైదరాబాద్ నగరంలో అఖిల పక్ష పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలతో సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు బిసి కుల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26న రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది బిసిలు 33 జిల్లాల కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తారని, సెప్టెంబరు 6న వేలాది మంది బిసిలతో 'చలో హైదరాబాద్' పేరిట మిలియన్ మార్చ్ తరహాలో బిసి కులగణన మార్చ్ నిర్వహిస్తామని, అవసరమైతే 'రాష్ట్ర బంద్' చేపడతామని హెచ్చరించారు. కామారెడ్డి సభలో ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ చేసిన డిక్లరేషన్ ప్రకారం బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం జివో నెంబరు 26 జారీ చేసి 150 కోట్లు కేటాయించిందని, కాని ప్రభుత్వం కులగణన చేపట్టలేదని ఆయన ఆరోపించారు. బిసిల కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కేటాంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డమాండ్ చేశారు. కులగణన, రిజర్వేషన్‌ల పెంపుదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార యాత్ర నిర్వహించడం జరిగిందని, అలాగే ఢిల్లీలో ఎఐసిసి భవన్ ఎదుట ఆందోళన చేపట్టామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో బిసి నాయకులు కుందారం గణేషాచారి, వేముల వెంకటేష్, బాలగొని బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శాఖ అధికారులతో గాంధీనగర్ కార్పొరేటర్ సమీక్ష

**చిక్కడపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అధికారులతో కలిసి వివిధ ప్రాంతాలను పర్యటించారు. బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.పావనీ వినయకుమార్, జిహెచ్ఎంసి ఏఈ అబ్దుల్‌సలామ్, ఇరిగేషన్ ఏఈ శ్యామ్‌సుందర్, వాటర్‌బోర్డు మేనేజర్ కృష్ణ మోహన్, సూపర్‌వైజర్ రవియకుమార్, జిహెచ్ఎంసి వర్క్ఇన్‌స్పెక్టర్ మహేష్, వాటర్‌బోర్డు వర్క్ఇన్‌స్పెక్టర్ శంకర్, హార్టికల్చర్ సర్కిల్ మేనేజర్ భాస్కర్, అసిస్టెంట్ వెంకటేశ్‌తోపాటు వివిధ శాఖల సిబ్బంది తదితరులున్నారు. అరుంధతినగర్‌లో నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణం వద్ద వర్షాలకు వరదనీరు నిలిచిపోయి ఇళ్లల్లోకి వస్తున్న పరిస్థితి తెలుసుకుని పటిష్టమైన శాశ్వ పరిష్కారం కోసం ప్రణాళిక సిద్దం చేశామన్నారు. మంచినీరు లోప్రెషర్, సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యల తీవ్రత అధికమవుతుందని, వాటి పరిష్కారానికి వాటర్‌బోర్డు అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ సూచించారు. బిజెపి నేతలు శ్రీకాంత్, పి.నర్సింగ్‌రావు, సాయికుమార్, ఆనంద్‌రావు, అరుణ్‌కుమార్, నీరజ్, శ్రీనివాస్‌గౌడ్, బస్తీవాసులు చిప్సరాజు, ప్రకాశ్, రాజయ్య, నర్సింగ్, ఆరోగ్యం, సాయిలు, లలిత, భారతమ్మ, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న

**-సర్దార్ పాపన్న సినీ హీరో పంజాల జైహింద్‌గౌడ్**

**చిక్కడపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని సర్దార్ పాపన్న సినీ హీరో పంజాల జైహింద్‌గౌడ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉడుతల బాలకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయిపాపన్న 374వ జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పంజాల జైహింద్‌గౌడ్ మాట్లాడుతూ ఔరంగాజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన సాయుధ పోరాట యోధుడు అని, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి అని అన్నారు. ఉడుతల బాలకృష్ణగౌడ్ మాట్లాడుతూ బహుజన ప్రజారాజ్య స్థాపకుడు అని అన్నారు. బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద గౌడ్ జేఏసీ లీగల్ సెల్ సలహాదారు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, సంఘం ఉపాధ్యక్షుడు టి.శ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజర్ శ్రీకాంత్‌గౌడ్, మీడియా సెల్ అధ్యక్షుడు అంజిగౌడ్, కోశాధికారి హిమగిరిగౌడ్, బిజెపి నేతలు నర్సింగ్ గౌడ్, మహిళావిభాగం కార్యదర్శి ఎం.వాణిగౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు స్వరూపాగౌడ్, రాష్ట్ర నాయకులు రమేశ్‌గౌడ్, వీరయ్యగౌడ్, లక్ష్మణ్ గౌడ్, నగర ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, జంగంగౌడ్, కోనేటి ప్రభులింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు దోహదపడే కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలి

**-మాజీ ప్రధాని పివి కుమారుడు, గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి.వి.ప్రభాకరరావు**

**చిక్కడపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** యువతకు దోహదపడే కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేపట్టాలని మాజీ ప్రధానమంత్రి పివి.నర్సింహారావు కుమారుడు, గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి.వి.ప్రభాకరరావు అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఏఎస్ఈజెడ్ వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.వి.ప్రభాకరరావు హాజరై చెట్లునాటే అంశంపై కార్యక్రమం నిర్వహించి ఎంపిక చేసిన వారికి ప్రశంసాపత్రాలను అందించారు. యువత పెడదారిన పడకుండా చైతన్యవంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికుమార్, మల్కాజిగిరి క్రైం విభాగం ఇంచార్జ్ సాల్మన్, జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 'ఉమామహేశ్వరి'కి 'జమున-వంశీ జాతీయ పురస్కారం-2024

**చిక్కడపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** వంశీ ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో ప్రజానటి, కలాభారతి, పూర్వ లోకసభ సభ్యురాలు డాక్టర్ జమున రమణారావు 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సాంస్కృతిక హరికథా భాగవతారిణి పద్మశ్రీ 'ఉమామహేశ్వరి'కి 'జమున-వంశీ జాతీయ పురస్కారం-2024 ప్రదానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, వంశీ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ వివరించారు. 23న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పూర్వ సలహాదారు కె.వి.రమణాచారి హాజరై పురస్కారాన్ని ప్రదానం చేస్తారనని, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో జమున కుమార్తె జూలూరి స్రవంతి, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, జమున మనుమడు అవిష్ జూలూరి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, ప్రముఖ నాట్యగురువు డాక్టర్ కళాకృష్ణ తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'మీరజాలగలడా నాయావతి' పేరుతో జమున నటించిన చిత్రాల నుంచి సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు వైఎస్.రామకృష్ణ, సాయిమేఘన, తుషార నిలయ, వీణ, గంటి శైలజ, నేమాన లలిత తదితరులు గానం చేస్తారని, వ్యాఖ్యాత్రిగా సుధామయి వ్యవహరిస్తారు.

